
2లో..

# ఫిరాయింపులను ప్రోత్సాహించిందే బీఆర్ఎస్

- ప్రతిపక్ష పార్టీలను విలీనం చేసుకున్న నీచ చరిత్ర వారిది
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి


వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 04
పేజీలు : 08 | వెల: రూ.5/-
మంగళవారం
సెప్టెంబర్ 10, 2024

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




# వికసిత్ భారత్ నిర్మిద్దాం


## బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ 34వ డివిజన్ పరిధిలోని తన సొంత బూత్ 170లో బూత్ అధ్యక్షురాలు మార్తా ఉషారాణితో కలిసి బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ వికసిత్ భారత్ – 2047 లక్ష్యానికి అనుగుణంగా సభ్యత్వ నమోదును చెప్పట్టడం జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ జాతీయ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీని మరింత విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం ఉదయంనుంచి ప్రతి ఇంటింటికి వెళ్లి బీజేపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరిస్తూ వారితో బీజేపీ సభ్యత్వ నమోదు చెప్పట్టడం జరిగింది. అనంతరం వికసిత్ భారత్ లో భాగంగా అభివృద్ధి కొరకు బీజేపీ పార్టీలోకి రావాలని వరంగల్ జిల్లా అధ్యక్షులు పిలుపునిచ్చారు.

**- వరంగల్ వాయిస్, కాశిబుగ్గ**

వివరములు 2లో..

# ఫిరాయింపుల దుమారం




- 4 వారాల గడువిచ్చిన కోర్టు
- బై ఎలక్షన్స్ కు రెడీ అంటున్న బీఆర్ఎస్
- అప్పడు లేని రూల్స్ ఇప్పుడెందుకంటున్న పార్టీ మారిన ఎమ్మెల్యేలు
- ఫిరాయింపులపై మాట్లాడే అర్హత లేదంటూ చురకలు
- విలీనం అంటూ కొత్త పేరు పెట్టింది వారేనంటూ విమర్శలు

రాష్ట్రంలో ఫిరాయింపుల దుమారం సాగుతోంది. పార్టీ మారిన ముగ్గురు ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలంటూ హై కోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పు నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు అంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తుంటే అప్పడు లేని రూల్స్ ఇప్పడే గుర్తుకొచ్చాయా అంటూ పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఎదురు దాడికి దిగుతున్నారు. అవసరమైతే డివిజన్ బెంచ్ ను ఆశ్రయిస్తామంటున్నారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల తర్వాత టీడీపీ, కాంగ్రెస్ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లో చేర్చుకుని పెద్దఎత్తున పార్టీ ఫిరాయింపులను ప్రోత్సాహించిన ఆ పార్టీ నేతలు దానికి విలీనం అంటూ కొత్త పేరు పెట్టారంటూ విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా హైకోర్టు తీర్పుతో బీఆర్ఎస్ నేతలు జోష్ పెంచారు. ఇక బై ఎలక్షన్స్ వచ్చినట్లేనంటూ రెడీ అవుతున్నారు. ఈ మేరకు ఖైరతాబాద్ నుంచి దాసోజు శ్రవణ్, స్టేషన్ ఘన్ పూర్ నుంచి తాటికొండ రాజయ్య, భద్రాచలం నుంచి బోదెబోయిన బుచ్చయ్యలకు పార్టీ సీనియర్లనుంచి ఫోన్లు కూడా వెళ్లినట్లు సమాచారం. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉంటూ మండల నేతలను కూడా సంసిద్ధులను చేయాలంటూ సూచించినట్లు విశ్వసనీయ సమాచారం. **- వరంగల్ వాయిస్, వరంగల్**


2లో..

# నాణ్యతతో పనులు పూర్తి చేయాలి

హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య
పీవీ విజ్ఞాన కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు

# సర్పంచ్ ఏకగ్రీవం

సొంత పైసలతో బొడ్రాయి పండగ..
ఇంటింటికి రూ.1000
ముందే అగ్రిమెంట్



2లో..


8లో..

# తెలంగాణ వీరనారి ఐలమ్మ

కొనియాడిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

# ఫిరాయింపుల దుమారం






- 4 వారాల గడువిచ్చిన కోర్టు
- బై ఎలక్షన్స్ కు రెడీ అంటున్న బీఆర్ఎస్
- అప్పుడు లేని రూల్స్ ఇప్పుడెందుకంటున్న పార్టీ మారిన ఎమ్మెల్యేలు
- ఫిరాయింపులపై మాట్లాడే అర్హత లేదంటూ చురకలు
- విలీనం అంటూ కొత్త పేరు పెట్టింది వారేనంటూ విమర్శలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పలువురు బీఆర్ఎస్ కు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ ఫిరాయింపులకు శ్రీకారం చుట్టారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ అనుసరించిన విధానాన్నే నేడు కాంగ్రెస్ పార్టీ అనుసరించింది. పెద్ద ఎత్తున ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కాంగ్రెస్ లో చేర్చుకోవడం ద్వారా బీఆర్ఎస్ఎల్పీ విలీనం తథ్యమని భావిస్తున్న తరుణంలో కోర్టు తీర్పు పాలక పార్టీ నేతల ఆశలపై నీళ్లు చల్లినట్లు అయింది. ఇప్పటికే పది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీలో చేరడంతోపాటు మరికొంత మంది చేరేందుకు సిద్ధమవుతున్నారు. అయితే హైకోర్టు ఇచ్చిన తీర్పుతో పార్టీ మారాలనుకుంటున్న ఎమ్మెల్యేలు డైలమాలో పడినట్లు సమాచారం.

## అనర్హత వేటు వేయాలి..

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలుగా గెలిచి పార్టీ మారిన దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేసేలా సభాపతికి ఆదేశాలు జారీ చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న జస్టిస్ బి.విజయ్ సేన్ రెడ్డి ధర్మాసనం నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలంటూ తీర్పు చెప్పి కేసును డిస్పోజ్ చేసినట్లు వెల్లడించింది. నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోకుంటే సుమోటోగా ఈ కేసును రీ ఓపెన్ చేసి తగిన ఆర్డర్స్ జారీ చేస్తామని పేర్కొంది. రాజ్యాంగంలో అసెంబ్లీ స్పీకర్ కు ఉన్న మర్యాద, గౌరవం, రాజ్యాంగబద్ధమైన హోదాను తగ్గించకుండా మూడో ప్రతివాది అయిన అసెంబ్లీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయడం సరైనదని పేర్కొంటూ వాదనలు ముగించింది.



## బై ఎలక్షన్స్ కు రెడీ..

కాంగ్రెస్ పార్టీలో పది మంది ఎమ్మెల్యేలు చేరినప్పటికీ కేవలం ముగ్గురిపైనే అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ నేతలు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఉత్తర్వులతో బీఆర్ఎస్ నేతల్లో జోష్ పెరిగింది. ఇక బై ఎలక్షన్స్ తప్పవంటూ సంబురపడుతున్నారు. సిట్టింగ్ సీటును తిరిగి కైవసం చేసుకోవాలన్న పట్టుదలతో ఆయా నియోజవకర్గాలపై ఫోకస్ పెంచారు. పార్టీ పెద్దలనుంచి ఇప్పటికే నియోజకవర్గాల్లోని నేతలకు ఫోన్లు రావడంతో అంతా అలర్ట్ అవుతున్నారు. ఖైరతాబాద్ నుంచి దాసోజు శ్రవణ్ ను బరిలోకి దింపాలన్న ఆలోచనలో పార్టీ అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, మన్నె గోవర్ధన్ రెడ్డి పేర్లను సైతం పరివీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. స్టేషన్ ఘన్ పూర్ నుంచి తాటికొండ రాజయ్యను బరిలో నిలుపుతామని గతంలోనే పార్టీ ప్రకటించింది. భద్రాచలం నుంచి బోదెబోయిన బుచ్చయ్య పేరు ప్రముఖంగా వినిపిస్తున్నా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పేరును సైతం పరిశీలిస్తున్నట్లు సమాచారం. బోదెబోయిన బుచ్చయ్య వాజేడు మండలం మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ, మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేసిన అనుభవం ఉంది.

## వాళ్లకు లేని రూల్స్..

2014, 2018 అసెంబ్లీ ఎన్నికల తర్వాత టీడీపీ, కాంగ్రెస్ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లో చేర్చుకున్నప్పుడు లేని నిబంధనలు ఇప్పుడు మాకెలా వర్తిస్తాయని పార్టీ మారిన ఎమ్మెల్యేలు ప్రశ్నిస్తున్నారు. వాళ్లకో రూల్..మాకో రూలా అంటూ ఎదురుదాడి చేస్తున్నారు. పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కు లేదంటున్నారు. రాజకీయాలను భ్రష్టు పట్టించిందే ఆ పార్టీ అంటూ మండిపడుతున్నారు. పార్టీ ఫిరాయింపులపు పెద్ద ఎత్తున ప్రోత్సహించి దానికి విలీనం అన్న కొత్త పేరును నెట్టింది బీఆర్ఎస్ కాదా అన్ని ప్రశ్నిస్తున్నారు.

## కోర్టును ఆశ్రయిస్తాం..

హై కోర్టు ఇచ్చిన తీర్పును అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని పార్టీ మారిన ఎమ్మెల్యేలు అంటున్నారు. అన్యాయం జరిగితే తప్పకుండా కోర్టును ఆశ్రయిస్తామంటున్నారు. కోర్టు ఒక డైరెక్షన్ మాత్రమే ఇచ్చిందంటున్నారు. బీఆర్ఎస్ నాయకులు మాత్రం ఏదో సాధించినట్లు సంతోషపడుతూ ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. అయితే కోర్టు ఆదేశాలను స్పీకర్ కార్యాలయం పాటిస్తుందా? అనే ఆసక్తి సర్వత్రా నెలకొంది.

# నాణ్యతతో పనులు పూర్తి చేయాలి

- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య
- పీవీ విజ్ఞాన కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నూతనంగా నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రంలో ఆడిటోరియం, యాంపి థియేటర్, సైన్స్ మ్యూజియం, గ్యాలరీ, మెడిటేషన్ సెంటర్, క్రీడా స్థలం, విగ్రహాలు, తదితర పనులను నాణ్యతతో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారకార్థం నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా విజ్ఞాన కేంద్రంలో నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను అధికారులు, సంబంధిత నిర్మాణ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. పనులకు సంబంధించి కలెక్టర్ పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం వంగరలోని ఉన్నత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. అదేవిధంగా భీమదేవరపల్లిలోని కస్తూర్బా బాలికల పాఠశాల, కళాశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ విద్యాసంస్థలోని తరగతి గదులు, కిచెన్, పాఠశాల ఆవరణను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా మంజూరైన నిధులతో చేపట్టిన గదుల మరమ్మతు, టాయిలెట్స్ నిర్మాణం, విద్యుత్తు పనులను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఇంకా ఏవైనా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు అందిస్తే సంబంధిత పనులను పూర్తి చేసేందుకు నిధులను విడుదల చేసేందుకు చర్యలు చేపడతానని కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట డీఈవో వాసంతి, డీఎంహెచ్ఓ డాక్టర్ లలితా దేవి, ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఫిరాయింపులను ప్రోత్సాహించిందే బీఆర్ఎస్



- ప్రతిపక్ష పార్టీలను విలీనం చేసుకున్ననీచ చరిత్ర వారిది
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**వరంగల్ వాయిస్, స్టేషన్‌ఘన్‌పూర్ :** పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నేతలకు లేదని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు ఫిరాయింపులను ప్రోత్సహించి.. ప్రతిపక్ష పార్టీల శాసనసభాపక్షాలను విలీనం చేసుకున్న నీచ చరిత్ర బీఆర్ఎస్ దేనని మండిపడ్డారు. హైకోర్టు తీర్పుతో ఏదో అయిపోయిందని, అప్పుడే ఉపఎన్నిక వచ్చిందన్నట్లుగా సంబరాలు చేసుకోవడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. వారి అజ్ఞానం పట్ల జాలి పడుతున్నానన్నారు. గతంలో కాంగ్రెస్, టీడీపీ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లో చేర్చుకున్నప్పుడు ఆ పార్టీ నేతలకు ప్రజాస్వామ్య విలువలు గుర్తుకురాలేదా అని ప్రశ్నించారు. న్యాయవ్యవస్థపై తనకు పూర్తి విశ్వాసం ఉందని, హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పు కాపీలు ఇంకా తమకు అందలేదని తెలిపారు. కోర్టు తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చిస్తున్నామని, వారి సలహాల మేరకు భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. విమర్శించే వారి నోరు మూపించే విధంగా, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు.

# సర్పంచ్ ఏకగ్రీవం

- సొంత పైసలతో బొడ్రాయి పండగ..
- ఇంటింటికి రూ.1000
- ముందే అగ్రిమెంట్

**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** ఆలు లేదు..చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లుగా ఉంది పర్వతగిరి మండలం చెరువుకొమ్ము తండా సర్పంచ్ పదవి. రాష్ట్రంలో ఇంకా పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రాకముందే ధరావత్ బాలాజీ నాయక్ సర్పంచ్ గా ఏకగ్రీవమయ్యాడు. తను ఏకగ్రీవంగా ఎన్నిక కావాలంటే గ్రామంలో మూడు గుడులు కట్టించడంతోపాటు బొడ్రాయి పండుగ రోజున పూజ ఖర్చులకుగాను గ్రామంలోని ప్రతి ఇంటికి ఖుషీగా రూ.వెయ్యి అందిస్తానని బాలాజీ నాయక్ ప్రతిపాదించాడు. అందుకు సర్పంచ్ ఎన్నికల్లో ఎవరూ పోటీ చేయవద్దని షరతు విధించాడు. అంగీకరించిన గ్రామస్తులు అతనితో అగ్రిమెంట్ కాగితం రాయించుకుని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించుకున్నారు. దీనిని ఒకవేళ ఎవరైనా అతిక్రమించి నామినేషన్ వేస్తే.. బాలాజీకి రూ.50 లక్షలు జరిమానా చెల్లించాలని అగ్రిమెంట్ లో రాసుకున్నారు. అగ్రిమెంట్ పై ఇరుపక్షాలవారు సంతకాలు చేయగానే సర్పంచ్ అభ్యర్థితోపాటు గ్రామస్తులంతా రంగులు చల్లుకుని, వేడుకలు చేసుకున్నారు. కాగా చెరువుకొమ్ము తండాలో దాదాపు 883 మంది జనాభా ఉన్నారు. కాగా ఈ ఎన్నిక రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు తెరలేపింది. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండల రెవెన్యూ అధికారులు గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. ఎన్నికల షెడ్యూల్ రాకముందే సర్పంచ్ అధికారం కోసం ప్రజలను ప్రసన్నం చేసుకునే విధంగా నాయకులు ఓటర్లను ఆకర్షించడం భాగంగానే ఇదంతా జరిగిందని అధికారులు తెలిపారు.

## ఎంజీఎం ఘటనపై దోషులను శిక్షించాలి

### ఆదేశించిన ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎంజీఎం దవాఖానలో సుమలత అనే ఉద్యోగినిపై నిన్న జరిగిన ఘటనపై వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పందించారు. ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సుమలతపై దాడి చేసిన రాజమ్మ అనే మహిళ గతంలో ఎంజీఎంలో విధులు నిర్వహించినప్పటికి తనపై ఉన్న అభియోగాల పట్ల విధుల నుంచి తొలగించడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఇలాటి ఘటనలను ఉపేక్షించేది లేదని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్ మళ్లీ వైద్యుల పట్ల కానీ, వైద్య సిబ్బంది పట్ల కానీ ఎవరైనా ఇలాంటి ఘటనలకు పాల్పపడితే రౌడీ షీట్ కేసు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.

## రాజమ్మపై చర్యలు తీసుకోవాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎంజీఎం హాస్పిటల్‌లో ఉద్యోగం పెట్టించినందుకు సుమలతపై దాడి చేసిన రాజమ్మపై క్రిమినల్ కేసులు పెట్టాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్లూరి పవన్ కోరారు. ఈ సందర్భంగా మంగళవారం పవన్ మాట్లాడుతూ గతంలో కూడా రాజమ్మపై ఆరోపణలు ఉన్నాయని, మాములు ఇవ్వలేదని సుమలతపై దాడి చేసిన రాజమ్మపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఎంజీఎం సూపరింటెండెంట్ తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సభ్యత్వ నమోదును జయప్రదం చేయండి

### బీజేపీ నేత మహేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** వరంగల్ జిల్లా వ్యాప్తంగా సోమవారం 9 నుంచి భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని బీజేపీ నేత మహేందర్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న లాభాలను, బీజేపీ ప్రభుత్వం, నరేంద్ర మోడీ నాయకత్వంలో గత పది సంవత్సరాలుగా భారతదేశ అభివృద్ధి కోసం నిరంతరం చేస్తున్న కృషిని వివరిస్తూ ప్రజలను ఉత్సాహపరుస్తూ భారతీయ జనతా పార్టీలో సభ్యులుగా నమోదు చేయాలని బీజేపీ కార్యకర్తలను కోరారు. భారతదేశ అభివృద్ధి కోసం పనిచేసే భారతీయ జనతా పార్టీని ప్రజలు గుర్తించి 8800002024 కాల్ చేసి భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులుగా చేరాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు భారతీయ జనతా పార్టీ కుటుంబంలో చేరి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని మహేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా పోషణ మహా వారోత్సవాలు



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** ఫస్ట్ అంగన్వాడీ సెంటర్ లో పోషణ మహా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం అంగన్వాడీ సెంటర్ లో ప్రీస్కూల్ పిల్లలతో ప్రీ స్కూల్ కథల పుస్తకాల ద్వారా కథల సీక్వెన్స్ కార్డులతో పిల్లలను మాట్లాడిపించి కథను రాబట్టి చెప్పించారు. ముఖ్య అతిథిగా సూపర్ వైజర్ సరస్వతి హాజర్యయారు. మహిళా సంఘాల నుంచి సీఏ షరీఫా, మహిళలు, తల్లులు, అంగన్వాడీ టీచర్ అరుణ పాల్గొన్నారు. పోషణ మహా వారోత్సవాల భాగంలో పోషణ లోపం లేకుండా ప్రతిజ్ఞ కూడా చేయించడం జరిగింది.

## రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎర్రజెండాలు ఏకం కావాలి

### మద్దికాయల అశోక్ ఓంకార్ పిలుపు




**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఎంసీపీఐ(యూ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ ప్రారంభ సభ ఓంకార్ భవన్ బీఎన్ హాల్ బాగ్ లింగంపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ్ వస్కుల మట్టయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసీపీఐ(యూ) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ నేడు ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసి దొరలు, జాగిర్దాల నుంచి, నైజాం ముష్కర రాబంధుల నుంచి విముక్తి సాధించిన గడ్డ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట గడ్డ, ఈ గడ్డకు ప్రపంచంలో నలు దిశల పేరు ప్రఖ్యాతులు రావటానికి ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కారణమన్నారు. ఈ పోరాటంపై భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థ ఎంత నిర్బంధం సాగించారో వీరికి అండ దండలుగా ఉన్న రజాకార్లు, పటేల్ యూనియన్ సైన్యంతో తెలంగాణ సాయుధ పోరాటంపై విచక్షణ రహితంగా సాగించిన నరమేధంలో 4000 మంది తెలంగాణ బిడ్డలు నాడు వీరమరణం చెందారని పేర్కొన్నారు. వారి త్యాగాల ఫలితంగా మూడు వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలను ఏర్పాటు చేసి, పది లక్షల ఎకరాల భూములు పంచిన చరిత్ర ఈ సాయుధ తెలంగాణ పోరాట చరిత్రదని, ఈ పోరాటంలో నాడు భీంరెడ్డి నరసింహారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, రావి నారాయణరెడ్డి, మద్దికాయల ఓంకార్, నల్ల నరసింహులు, ధర్మభిక్షం, ముగ్దుం మైనోద్దీన్, మద్ది కాయల లక్ష్మక్క, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి, రామచంద్ర రెడ్డి, ఇలా ఎందరో యోధులు కలిసి సాగించిన ఈ పోరాట స్ఫూర్తితో నేడు చీలిన ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీలు అన్ని కూడా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో నేడు ఏకం కావడమే మనువాదానికి నిజమైన ప్రత్యామ్నాయమని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ లు చీలిక వలన తెలంగాణ సాయుధ పోరాటానికి సంబంధం లేని బీజేపీ, ఈ మహత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లింల కొట్లాటగా చిత్రీకరణ చేస్తున్న తీరు కమ్యూనిస్టు ఉద్యమం చీలికయే కారణమన్నారు. వారికి సరైన బుద్ధి చెప్పాలంటే ఎర్రజెండాలు అన్ని ఈ సాయుధ పోరాట వార్షికోత్సవ స్ఫూర్తితో ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో ఎంసీపీఐ(యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్, వరికుప్పల వెంకన్న, కుంభం సుకన్య, గోనె కుమారస్వామి, పెద్దారపు రమేష్, ఎన్ రెడ్డి హంసా రెడ్డి, యస్ కే నజీర్, వి.తుకారాం నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగెల్లి కొమురయ్య, గుండెబోయిన చంద్రయ్య, మైదంశెట్టి రమేష్, తుడుం అనిల్ కుమార్, గాదె మల్లేష్, పి.భాగ్యమ్మ, తాండ్ర కళావతి, వస్కుల సైదమ్మ, వంగల రాగసుధా, మాస్ సావిత్రి, జబ్బర్ నాయక్, గడ్డం నాగార్జున, పోతుకంటి కాశీ, పల్లె మురళి తదితరులు పాల్గొన్నారు.

## చాపర్తి కుమారస్వామి దీక్షకు సంఘీభావం



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** బీసీ డిమాండ్స్ సాధనకై గీసుగొండలో చాపర్తి కుమార్ స్వామి చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష 17వ రోజుకు చేరిన సందర్భంగా మంగళవారం ఉదయం బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు, సహాయ కార్యదర్శి నేదునూరి రాజమౌళి, నాయకులు బత్తిని సదానందం, తిరుపతి, శ్యామ్ నిరాహార దీక్షకు సంపూర్ణ సంఘీభావాన్నిప్రకటించి పూలదండతో, శాలువాతో కుమార్ ను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు, రాజమౌళి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలు పరచాలని, బీసీ కుల గణన యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. 17 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత శోచనీయంగా ఉందన్నారు. తక్షణమే స్పందించి స్పష్టమైన హామీ ఇచ్చి నిరాహార దీక్షను విరమింప చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశ జన గణనలో బీసీ కులగణన జరపాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్ట సభలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్ బిల్లు పెట్టి ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు. పోరాటాలకు రానున్న కాలంలో సిద్ధం కావాలని వెంకట్రాములు, రాజమౌళి పిలుపునిచ్చారు.

## మేడారం జాతర శాశ్వత అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి



**వరంగల్ వాయిస్, ములుగు :** మేడారం జాతర శాశ్వత అభివృద్ధి పనుల ప్రతిపాదనలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీతలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ మేడారం జాతర అభివృద్ధి పనుల ప్రతిపాదనలను త్వరితగతిన సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం ఏర్పాటు చేసే క్యూ లైన్లలో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, అదే విధంగా క్యూ లైన్ లో ఉండే భక్తులకు నీడ సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని, గద్దెల ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా, పారిశుధ్య పనులు నిర్వహించాలని, ప్రభుత్వ సెలవులలో జాతరకు వచ్చే భక్తులకు అని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అధికారులు ప్రణాళిక బద్ధంగా సమయపాలన పాటిస్తూ పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మేడారం పూజారులు జిల్లా కలెక్టర్ ను, అదనపు కలెక్టర్లను శాలువాతో సత్కరించి అమ్మవార్ల బంగారం అందించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి రాజేందర్, తాడ్వాయి మండల తహసీల్దార్ రవీందర్, మేడారం పూజరులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా 75 ఏళ్ల వ్యక్తికి యాంజియోప్లాస్టీ చికిత్స



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పెరిఫెరల్ వాస్కులర్ డిసీజ్ (పీవీడీ ) కారణంగా తీవ్రమైన కుడి కాలు నొప్పి ఇతర సమస్యలతో బాధపడుతూ యశోద హాస్పిటల్స్‌లో చేరిన 75ఏళ్ల టి.నర్సింహ మూర్తికి యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్ లో విజయవంతంగా చికిత్స చేసినందుకు గర్వంగా ఉందని సీనియర్ కన్సల్టెంట్ వాస్కులర్ డాక్టర్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం హనుమకొండ నక్కలగుట్ట యశోద హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ 75 ఏళ్ల నర్సింహ మూర్తి తీవ్రమైన కుడి కాలు నొప్పి ఇతర సమస్యలతో బాధపడుతూ యశోద హాస్పిటల్స్ లో చేరిన మూర్తికి క్షుణ్ణంగా మూల్యాంకనం, వ్యాధి నిర్ధారణ చేసిన తర్వాత కన్సల్టెంట్ వాస్కులర్, ఎండోవాస్కులర్ సర్జన్, డయాబెటిక్ ఫుట్ స్పెషలిస్ట్ నేతృత్వంలోని మా వాస్కులర్ బృందం రైట్ లెగ్ డిజిటల్ సబ్ట్రాక్షన్ యాంజియోగ్రఫీ (డీఎస్ఏ) యాంజియోప్లాస్టీని విజయవంతంగా నిర్వహించామని అన్నారు. మూర్తికి రక్త ప్రసరణలో అడ్డంకులు కారణంగా కాలు నొప్పి రావడంతో, అడ్డంకులు ఉన్నట్లు తొందరగానే నిర్ధారణకు రావడం జరిగిందన్నారు. మార్చి 22, 2024న ఆంజియోప్లాస్టీని నిర్వహించి, ఈ అడ్డంకిని తొలగించడంతో, రక్తప్రసరణ సాఫీగా పునరుద్ధరించబడిందని తెలిపారు . ప్రక్రియ విజయవంతం కావడంతో పేషెంటు శస్త్రచికిత్స అనంతర సంరక్షణకు బాగా స్పందించారని అన్నారు. “పెరిఫెరల్ వాస్కులర్ డిసీజ్ అనేది ఒక తీవ్రమైన పరిస్థితి, దీనికి చికిత్స చేయకుండా వదిలేస్తే, ఆంప్యుటేషన్ వంటి సమస్యలకు దారితీయవచ్చని సకాలంలో గుర్తింపు, యాంజియోప్లాస్టీ వంటి ముందస్తు చికిత్సలు ఈ దీర్ఘకాల నష్టాన్ని నివారించడంలో కీలక పాత్రను పోషిస్తాయని అన్నారు. మూర్తి విజయవంతంగా కోలుకోవడం పట్ల మేము సంతోషిస్తున్నామని డాక్టర్లు తెలిపారు. అదే విధంగా యశోద హాస్పిటల్స్ లో రోగులకు అధునాతన వాస్కులర్ చికిత్సలను అందించడానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. మూర్తి తన సంరక్షణ బృందంతో తదుపరి మూల్యాంకనాలను అనుసరించాల్సిందిగా సూచించి అతను పూర్తిగా కోలుకోవాలని కోరారు.

# దొరల గుండెల్లో సింహ స్వప్నం ఐలమ్మ

## తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దొరల భూస్వాముల జమీందారుల గుండెల్లో సింహం స్వప్నంగా నిలిచిన వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని ఆమె ఆశించిన దోపిడీ లేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం పోరాడడమే ఆమెకు నిజమైన నివాళులని, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. మంగళవారం వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్లో 39వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన వెంకట్రాములు ప్రసంగిస్తూ భూమి భుక్తి విముక్తికై సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని రగిలించిన నిప్పుకణం ఐలమ్మ అన్నారు. నిజాం తొత్తుగా ఉన్న విసునూరు దేశ్ ముఖ్ దుర్మార్గాలకు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. నిరంకుశ, వెట్టిచాకిరి విధానాలను ప్రతిఘటిస్తూ ఎర్రజెండా చేత పట్టుకొని వీరోచితంగా పోరాడిన వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. ఈనాటి సమాజంలో జరుగుతున్న అక్రమాలపై, అన్యాయాలపై అరాచకాలపై ఐలమ్మ అందించిన పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి నేదునూరి రాజమౌళి ప్రసంగిస్తూ పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, దోపిడీ వ్యవస్థ అంతమవుతుందని అందుకోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు బలహీన వర్గాల ప్రజలంతా ఐలమ్మ చూపిన మార్గంలో పయనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పరికరాల రమేష్, బుస్స రవీందర్, మనోహర్, బత్తిని సదానందం, యారా మల్లారెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

# వీర వనిత చాకలి ఐలమ్మ

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ భావితరాలకు స్ఫూర్తిని నింపారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా శాయంపేటలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శనీయురాలని కొనియాడారు. వారు ఆనాడు చేసిన ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది అయిందని, ఆ తర్వాత మళ్లీ దశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ ఆనాటి దేశ్ ముఖ్‌లు, ప్రజా కార్ల గుండెల్లో దడ పుట్టించాయని అన్నారు. ఒకవైపు సాయిధ పోరాటం చేస్తూనే, మరోవైపు ఉద్యమకారులకు అమ్మలా అన్నం పెట్టిన మహనీయురాలు అని అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఈనెల 26న రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మండల అధికార ప్రతినిధి చిందం రవి, ఉపాధ్యక్షుడు మారపల్లి కటయ్య, నాయకులు పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, చల్ల చక్రపాణి, దుబాస్ కృష్ణమూర్తి, మారపెల్లి రవీందర్, రజక సంఘం నాయకులు నడిగట్టు సాంబయ్య, జాగిలపు అశోక్, రవి పాల్గొన్నారు.

### నడికూడలో..




**వరంగల్ వాయిస్, నడికూడ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల తహసీల్దారు నాగరాజు మాట్లాడుతూ భూస్వాములకు, రజాకార్లకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ ప్రజలను ఏకం చేసి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపించి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మహిళా చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు కే.హనుమంతరావు, కృపమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్రవంతి, ఉపాధ్యాయులు దొంతుల శ్రీనివాసు, జయ, శివ చైతన్, సుమలత, శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి, సుభాని, శివకుమార్, కుమారస్వామి, రాజు, అటెండర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### వరంగల్ ఎల్‌బీ నగర్‌లో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎల్.బి నగర్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి సమాచార హక్కు చట్టం కమిటీ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మెరిసే విప్లవ ధ్రువతార.. దొరల పెత్తనాన్ని ఎదురించిన ధీశాలి, రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత, ఆమే చాకలి ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ అని వారు అన్నారు. సాయుధ పోరాటానికి ఆమె భూ సమస్యే వేదికైంది. తొలి భూపోరాటానికి నాంది పలికింది. దొరలు ఆక్రమించిన భూమిపై ప్రతిఘటించి విజయం సాధించింది. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్" చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీర నారి చాకలి అయిలమ్మ వర్ధంతి సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మంగళవారం కలెక్టరేట్ లోఆమె చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చాకలి అయిలమ్మ గురించి మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజాస్వామిక పోరాటానికి స్ఫూర్తినిచ్చిన ఐలమ్మ సేవలను, ఆమె ధైర్యసాహసాలను గుర్తుచేశారు. మహిళా చైతన్యానికి, సాధికారతకు, వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని అభివర్ణించారు. ఆనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్ ముఖులకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు చాకలి అయిలమ్మ పోరాట స్ఫూర్తి మనందరికి ఆదర్శమనీ తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని, మంజూరైన ధోబి ఘాట్ పనులు వెంటనే పూర్తి చేయాలని, సంఘం నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, గోపాల్ మాచర్ల ఉప్పలయ్య, శ్రీనివాస్, పాక వెంకన్న, లక్ష్మీనారాయణ, డి.వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

### పరకాలలో..



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రజకవాడలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పట్టణ రజక సంఘం సభ్యులు, పుర ప్రముఖులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఘనంగా పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రముఖులు మాట్లాడుతూ ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటం లో దొరల పెంతందారి విధానానికి మరియు భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ నిర్మూలనకు ఆమె పోరాటం చేసిందన్నారు. తెలంగాణ మహిళా లోకానికి ఆదర్శం గా నిలిచిందన్నారు. రజక సంఘం అధ్యక్షుడు మామిళ్ల పెల్లి సారంగపాణి ప్రధాన కార్యదర్శి మాదాసు రామ్మూర్తి పుర ప్రముఖులు మాజీ ఎమ్మెల్యే మోలుగురి భిక్షపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయపాల్ రెడ్డి, కౌన్సిల్లర్లు బండి సదానందం గౌడ్, మడికొండ సంపత్, పసుల రమేష్, దామెర మొగిలి, సీనియర్ రాజకీయ నాయకులు చందుపట్ల రమణారెడ్డి, చందుపట్ల రాఘవరెడ్డి, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలకు చాకలి ఐలమ్మ స్ఫూర్తి


**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మహిళలు చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. అంబేద్కర్ జంక్షన్ వద్ద బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ నిజాం సర్కారు అండతో రెచ్చిపోయిన భూస్వాములను, దోరల దేశ్ ముఖ్ లను, రాజాకర్ల, పటేల్, పట్వారీల పెత్తనాన్ని, దౌర్జన్యాలను, అరాచకాలను ఎదిరించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. కాల్మొక్త బాంచన్ దొర అన్న చెతులే బందూకూలు చెతా బట్టి, భూస్వాముల, దోరల, దేశ్ ముఖ్ ల రాజకర్ల, పటేల్ పట్వారీల గుండెల్లో రైలు పరుగెత్తించింది చాకలి ఐలమ్మ. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి, మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత, వీరనారి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఇప్పటి మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, బీసీ మహిళ సంఘం అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి, బీసీ మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మజదేవి, వనజ, బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇంచార్జి అరెగంటి నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు హరిప్రసాద్, డా. ఓడితల రాము, దాడి రమేష్ యాదవ్, పెరుమాండ్ల అనిల్, పంజాల మధు, గంధసిరి శ్రీనివాస్, విక్రమ్, కొడారి అనిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

### ధర్మసాగర్‌లో..



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య గ్రామంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి అని పేర్కొన్నారు. నేడు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించి అమలు చేసిందని గుర్తు చేశారు. భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలువాలని పాఠ్యాంశంగా పెట్టి గౌరవించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ధర్మసాగర్ మండల అధ్యక్షుడు మునిగెల రాజు ముదిరాజ్, ఆకారపు ప్రశాంత్, బత్తిని సదన్ గౌడ్, అనంతపురం కమలేష్, రాజారపు సుమన్, అరూరి రవిచందర్, తాటికాయల రాజు, నామోజు శ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ గణపతికి ఘనంగా పూజలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని 29వ డివిజన్ పాపయ్యపేటలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం శివ పంచాయితీన క్షేత్రంలో శ్రీ విజయ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శ్రీ గణపతి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఆలయంలో ఉన్నటువంటి విజయ గణపతి స్వామివారికి అభిషేకాలు, అర్చనలు అనంతరం నవరాత్రుల ఉత్సవ విగ్రహానికి పూజలు జరుగుతున్నాయి. పూజా కార్యక్రమాలు ఆలయ పూజారి కక్రేణి కృష్ణమూర్తి నిర్వహిస్తున్నారు.

## కాశిబుగ్గలో కుంకుమ పూజ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ 19వ డివిజన్ లో వీకర్ సెక్షన్ కాలనీలో న్యూ యువ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 4వ రోజు మహిళలు కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్త శోభారాణి, ఆవునూరు కృష్ణవేణి, దాసరి శైలజ, బైరిదీప్తి, రజిత, గాదె సరిత, దాసరి రజిని, నేరెళ్ల అరుణ, కులుకుల పల్లి కామేశ్వరి, మహిళలు, న్యూ యువ యూత్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మణికంఠ కాలనీలో అభిషేకం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ మణికంఠ కాలనీలో శ్రీ మహాగణపతి మండపం వద్ద తృతీయ సంవత్సరం గణపతి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు సోమవారం సాయంత్రం ఎనిమిది గంటలకు అభిషేకం కార్యక్రమం జరిగింది. పంచామృతలతో, పండ్లు పూలతో స్వామివారికి గణనాథుడికి అభిషేక కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తిలకించి మంత్రముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమంలో మణికంఠ కాలనీ డెవలప్ మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వారి కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు, పిల్లలు ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 25 కేజీల లడ్డు బహూకరణ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** కాశిబుగ్గ వర్తక సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సీఎంఆర్ షాపింగ్ మాల్ హనుమకొండ వారి స్టోర్ మేనేజర్ వెంకటరమణ ఆధ్వర్యంలో 25 కిలోల లడ్డును కాశిబుగ్గ వర్తక సంఘం వారికి అందజేశారు. ఈ లడ్డును, 60 కిలోల పులిహోర ప్రసాదాన్ని పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు గుండేటి కృష్ణమూర్తి, గుండేటి నరేందర్ కుమార్, వడిచర్ల సదానందం, గుల్లపల్లి రాజకుమార్, ఓరుగంటి కొమరయ్య, మండల శ్రీరాములు, బిట్ల చక్రపాణి, గోరంట్ల మనోహర్, కుసుమ నగేష్, వంగరి రాంప్రసాద్, బొమ్మగాని కృష్ణమూర్తి, వేముల నాగరాజు, దుస కృష్ణ, దాసి శివకృష్ణ, లింగ బత్తుల ఆనంద్, ములుక సురేష్, గాదె జగన్, పసునూటి శ్రీకాంత్, మండల చందు, గాజుల రాజేష్, గుండు సత్యనారాయణ, కూరపాటి సతీష్, గాదె సతీష్, వంగ ఐలయ్య, కాశిబుగ్గ వర్తక సంఘం కార్యవర్గ సభ్యులు, గణపతి నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## న్యూ శాయంపేటలో కుంకుమ పూజ



**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** నగరం లోని 31వ డివిజన్ న్యూ శాయంపేట లోని శ్రీ లక్ష్మీ గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం మహిళలు కుంకుమ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరెల్లి దేవి, నర్మేటి స్వప్న, సామల సోనీ పల్లవి , రామ రమ్య, వద్ది కవిత తదితరులు పాల్గొన్నారు.

# కళలను మరింతగా ఆదరించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ కల్చరల్ :** విశ్వజననీయమైన కళలను, ఆదరిస్తూ కళాకారులను మరింతగా మరింతగా ప్రోత్సహించాల్సిన అవశ్యకత ఉందని ప్రఖ్యాత నాట్యచార్యులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, కూచిపూడి అగ్రహారం కు చెందిన డాక్టర్ వేదాంతం రాధేశ్యామ్ అన్నారు. సోమవారం రాత్రి నగరంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో నేత్ర పర్వంగా జరిగిన మయూరి నాట్య కళాక్షేత్రం 17వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు కళాకారుడు, రిటైర్డ్ విద్యాశాఖ అధికారి బూర విద్యాసాగర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాధేశ్యామ్ మాట్లాడుతూ కూచిపూడి నృత్యం విశ్వవ్యాపితం అయిందన్నారు. కలలకు భాషా, ప్రాంతీయ భేదాలు ఉండవని చెబుతూ అన్ని మెలకువలను నేర్చుకొని నృత్య రంగంలో రాణించేందుకు కృషి చేయాలన్నారు. కలలకు కాణాచి అయిన ఓరుగల్లులో దశాబ్దంన్నర కాలంగా వందలాది చిన్నారులను నాట్య రంగంలో తీర్చిదిద్దుతున్న కుండె అరుణ రాజ్ కుమార్ ను ఆయన ప్రశంసించారు. బూర విద్యాసాగర్ గౌడ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ కళాకారులుగా రాణిస్తూ భవిష్యత్ కళాకారులను తయారు చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ వేడుకల్లో దేవదాయ శాఖ సహాయ సంచాలకురాలు రామల సునీత, చక్రవర్తి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. తరుణ్ రెడ్డి, సంగీత కళాకారుల సంఘం అధ్యక్షుడు సీతాల రఘువేందర్, కిట్స్ కాలేజ్ సూపరిన్డెంట్ పొట్లపల్లి ప్రసాద్ రావు, మేకల రమేష్, ఆలేటి శ్యాంసుందర్, పెండెం వేణు మాధవరావు, టి నరేందర్, పెరుమాండ్ల వెంకట్, భగవాన్ రెడ్డి తదితరులు, అతిథులుగా పాల్గొన్నారు. తొలుత ఈ వేడుకలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. "నా తల్లి నా దైవం" శీర్షికన ప్రారంభమైన వేడుకల పరంపరలో కుండె కొమరమ్మను ఎమ్మెల్యే రేవూరి ఘనంగా సత్కరించారు. తమ గ్రామం నుంచిఇంత గొప్ప నాట్యాచారిని ఉండడం పట్ల చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో సీనియర్ గైనకాలజిస్ట్ డా.రమ విద్యార్థినులకు మంచి ఆరోగ్య సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కళాక్షేత్రం విద్యార్థినులు శ్రీకృష్ణ రమణీయం, శివతాండవ లాస్యం, లాంటి అనేక నృత్య రూపకాలు, నృత్యాలు, ప్రేక్షకులకు కనువిందు చేశాయి.

# బీసీ సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ సంక్షేమ హాస్టల్లో సమస్యలను పరిష్కరించాలని, అదేవిధంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని నూతన భవనాలు నిర్మించాలని మిస్ కాస్మత్ ఛార్జీలు పెంచాలని బీసీ హాస్టల్ అసిస్టెంట్ డీడీ శంకరయ్యకు నతి పత్రం అందజేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ హాస్టల్ వార్డెన్లు, వర్కర్లు పై అధికారులతో కుమ్మక్కై వారి అండదండలతో విచ్చలవిడిగా విధులకు హాజరుకాకుండా బినామీలను పెట్టుకొని జీతాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. అదేవిధంగా వర్కర్లే వార్డెన్ లాగా ప్రవర్తిస్తూ వార్డెన్లు పై అధికారులుగా ప్రవర్తిస్తూ విద్యార్థులను మభ్యపెట్టి సరిగా విధులకు హాజరు కాకుండా ఉంటున్నారు. విధులకు హాజరు కాకుండా వ్యాపారాలు చేస్తూ బినామీలను పెట్టుకొని పని చేస్తున్నారు. ఇదంతా కూడా చూస్తూ నిమ్మకు నీరెత్తనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులను తక్షణమే విచారణ చేపట్టి విధులకు సమయపాలనకు అనుగుణంగా హాజరయ్యేలా చూడాలన్నారు. లేనిఎడల వారిని తక్షణమే పదవుల నుంచి తొలగించి వేరే వాళ్లకు కేటాయించాలన్నారు. అదేవిధంగా మెనూ పాటించకుండా విద్యార్థులు లేకున్నా కూడా ఉన్నట్టు హాజరు శాతం వేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. హాస్టల్ ఇన్చార్జిలకి ఇవ్వకుండా రెగ్యులర్ వార్డెన్లను నియమించాలన్నారు. లేనిఎడల పెద్దఎత్తున ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ భూములపై పారదర్శకంగా సమగ్ర విచారణ చేపట్టాలి



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీకి సంబంధించిన భూములపై విచారణ జరపాలని, డబ్బాల వైపు భూములు ఆక్రమణకు గురయ్యాయని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు విజిలెన్స్ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర మాట్లాడుతూ యూనివర్సిటీ భూముల పరిరక్షణ విషయమై విజిలెన్స్ వారు చేపట్టిన విచారణ పారదర్శకంగా జరగాలని కోరారు. విజిలెన్స్ పై తమకు పూర్తి నమ్మకం ఉందని, కాకతీయ యూనివర్సిటీకి సంబంధించిన పలివెల్పుల, లష్కర్ సింగారం సంబంధించిన భూముల సర్వేతో పాటు యూనివర్సిటీకి చెందిన సర్వేనెంబర్ 214లో కూడా చేపట్టాలని బీపీఈడీ హాస్టల్, డబ్బాల వైపు ఉన్న యూనివర్సిటీ భూమి ఆక్రమణకు గురైందని, కబ్జాకు గురైన భూముల్లో అనేక అక్రమ నిర్మాణాలు ఏర్పాడ్డాయని, ఆయా కబ్జా, అక్రమ నిర్మాణాలు, భూ ఆక్రమణలపై ఎటువంటి రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా విచారణ చేపట్టాలని కోరారు. వెంటనే అక్కడ సర్వే చేపట్టాలని, నగరంలో అత్యధికంగా విలువతో ఉన్న భూములపైన కేయూ భూముల అని, ఎంతటి వారైనా ఉపేక్షిత రాదని, యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యంతోనే కబ్జాలకు జరుగుతున్నాయని, గతంలో కేయూ భూముల పరిరక్షణ కోసం డా.నాగేందర్ బాబు ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పడిందని తెలిపారు. ఆ కమిటీ కాకతీయ విశ్వవిద్యాలయ భూములపై సర్వే చేయడం జరిగింది, అయితే ఆ రిపోర్డ్ను విజిలెన్స్ అధికారులు పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోడిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రాకేష్ యాదవ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామి, కందికొండ తిరుపతి, రత్నం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ కాలనీలో భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ



**వరంగల్ వాయిస్, నయీంనగర్ :** ఆదర్శ గజాణన మండలి ఆధ్వర్యంలో ఆదర్శ కాలనీలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాలుగవ రోజు మంగళ వారం నాడు కాలనీ మహిళలు భక్తి శ్రద్ధలతో బ్రహ్మశ్రీ నిమ్మటూరి వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజను ఘనంగా నిర్వహించారు. ఇందులో ఆదర్శ కాలనీ మహిళలందరూ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజానన మండలి కన్వీనర్ తూడి విద్యాసాగర్ రెడ్డి, కో కన్వీనర్ కాసగాని కుమారస్వామి, సభ్యులు దొండపాటి వేణుగోపాల్ రెడ్డి, ఏనుగుల రాంరెడ్డి, కర్రె తిరుపతిరెడ్డి, పున్నం శ్రీను, అలుక జైపాల్ రెడ్డి, పొలాల వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, ఆదర్శ మహిళా మండలి సభ్యులు స్వప్న, మంజుల, రజని, రజిత, సుమలత, పావని ఆదర్శ కాలనీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

# మండల సమగ్ర అభివృద్ధికి అధికారులదే బాధ్యత

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




**వరంగల్ వాయిస్, పరకాల :** వరంగల్ జిల్లా సంగెం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, మండల పరిషత్ అధికారులతో అభివృద్ధి ప్రగతిపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా జరిగిన, జరగవలసిన అభివృద్ధి పనులపై ఆయా శాఖల వారీగా వివిధ అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మండల సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు బాధ్యతగా సమన్వయంతో పని చేయాలని సూచించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అధికారులు సక్రమంగా విధులు నిర్వహిస్తూ గ్రామాల్లో ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేసేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. రైతులు అప్పులతో బాధపడకుండా అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిందని, వివిధ కారణాలవల్ల అర్హులై ఉండి రుణమాఫీ రాని రైతుల సమస్యలను పరిష్కరించి రుణమాఫీ వర్తించేలాఅధికారులు సహకరించాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా గ్రామాలలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని, గ్రామాలలో ఎన్ని మొక్కలు నాటారో వాటి నివేదికలు ఇవ్వాలన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో గల వైకుంఠధామాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, కాంపౌండ్ వాల్ నిర్మాణాలు చేపట్టాలన్నారు. గ్రామాలలో ఉన్న రేషన్ షాపులు ఉదయం 7గంటలకు తెరుచుకునేలా చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో ఉన్న షాపులకు వెంటనే ట్రేడ్ లైసెన్స్ అందజేయాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు సమయపాలన పాటించాలని, గ్రామాల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా సత్వర చర్యలు చేపట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలు భోజనం చేస్తున్నారా అని గ్రామ పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసున్నారు. గ్రామాలలో శానిటేషన్, తాగునీరు, స్ట్రీట్ లైట్స్ అంశాలపై నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో–ఎడ్యుకేషన్) లో హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఆత్మకూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడిగా శాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.కోటేష్,సెక్రటరీగా కమలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, లేడి సెక్రటరీగా హసన్ పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.సునీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో–ఎడ్యుకేషన్) ప్రిన్సిపాల్ ధర్మేంద్ర, జీజేఎల్ఏ అసోసియేట్ ప్రెసిడెంట్ ఈ.శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించారు.

# నిమజ్జనానికి సౌకర్యాల కల్పన



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా నిమజ్జనం రోజు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అధికారులు పనులు చేపట్టడం జరుగుతుందని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ఉర్సు చెరువులో విపరీతంగా నీళ్లు కనబడకుండా పెరిగిన గుర్రపు డెక్కన్ కూలీలు చేస్తున్న పనులను కార్పొరేటర్ మరుపల్ల రవి డీఈ రాజకుమార్ తో కలిసి పరిశీలించారు. వినాయక మండప నిర్వాహకులు కొందరు 5 రాత్రుల తర్వాత నిమజ్జనం చేస్తున్నందున అట్టివారికి రాత్రి వేళలో వెలుతురు ఉండటానికి కార్పొరేషన్ ద్వారా లైట్లను అమరుస్తున్నారన్నారు. నిమజ్జనం జరుగు ప్రదేశం ఎగుడుదిగుడు లేకుండా రోడ్డు సమాంతరంగా చేయుటకు ఇంజినీరు అధికారులు డస్టును చల్లిస్తారన్నారు. డీఈ రాజ్ కుమార్, శానిటరీ ఇన్ స్పెక్టర్ లింగాల కుమారస్వామి, వర్క్ ఇన్ స్పెక్టర్ సుధాకర్, కాంట్రాక్టర్ భాస్కర్, జవాన్ ప్రశాంత్ లు ఉన్నారు.

# ఆర్టీఐ పీసీ కార్యకర్తలను బెదిరింపులకు గురి చేస్తే ఊరుకునేదే లేదు



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని కొంతమంది ప్రభుత్వ అధికారులు తమ ఆఫీసు పైన సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ సమాచారం కోసం దరఖాస్తు చేస్తే ఆ అధికారి తప్పుడు సమాచారం ఇవ్వడం వలన పై అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. తప్పులు చేసే అధికారులు ఎవరైనా సరే లంచం తీసుకునే అధికారులు ఎవరైనా సరే వారిని చట్టం పరిధిలోనే శిక్షించే పనిలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఉంటుందని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ఉపాధ్యక్షుడు ఏటి ఆంజనేయులు అన్నారు.వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి, జిల్లా కన్వీనర్ మధ్యబోయిన రమేష్, నియోజకవర్గాల ఇంచార్జి జాటోతు యాకూబ్, చెన్నారావుపేట అధ్యక్షుడు గోపి శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు గూడపు అమరేందర్, ఉపాధ్యక్షులు మనుబోతుల శివకుమార్, మండల ప్రధాన కార్యదర్శి నమీండ్ల రమేష్, యూత్ ప్రధాన కార్యదర్శి చేలకలపల్లి రాజు నేడు ములుగు కలెక్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ద్వారా చిలకలపల్లి నరసింహ స్వామిపై తన ఉద్యోగరీత్యా కేసులు, ఏసీబీ దాడులు అని ప్రమోషన్లు, జైలు జీవితం గడిపినప్పుడు అతనికి జీతం వచ్చిన రాలేదన్న విషయంపై చట్టం వేసి సమాచారాన్ని తీసుకునే కార్యచరణ చేపట్టారు.

# ఘనంగా గురు పూజోత్సవం



**వరంగల్ వాయిస్, భీమారం :** భారత తొలి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకిషన్ జన్మదినాన్ని పురస్కరించుకొని భీమారంలోని అగస్త్య బ్రాహ్మణ భవనంలో గురుపూజోత్సవ సభ ఘనంగా జరిగింది. సభకు సంఘ అధ్యక్షుడు మోత్కూరు మనోహర్ రావు అధ్యక్షత వహించగ ముఖ్యఅతిథిగ లయన్స్ పూర్వజిల్లగవర్నర్ లయన్ తమ్మెర నరసింహారావు పాల్గొన్నారు. ఎస్ఆర్ యూనివర్శిటి డీన్ ఆచార్య రామ్ దేశ్ ముఖ్, పెండెం విజయరాణి, జీవీ ప్రసాద్, తమ్మెర శారదలకు సంఘ సభ్యులు గురుపూజోత్సవ సన్మానం, ఇటీవల పదవీ విరమణ పొందిన మోత్కూరు శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయునకు పదవి విరమణ సన్మానం, సీనియర్ సిటిజన్ గా బొప్పరాజు శ్రీనివాసరావులను మంగళవారం ఘనంగా సన్మానించారు. తదుపరి పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన మాదిరాజు సజన్, లాదెల్ల రాజు, సాయి చరణ్ లకు, మధుర కవి మోత్కూరు మధుసూధనరావు, కొమరగిరి హేమచందర్ రావు, ప్రతిభా అవార్డులను, ఇంటర్ ద్వితీయలో అత్యధిక మార్కులు పొందిన పరిటాల వెంకటరమణ, ముసిపట్ల శ్రీజ, సింగరాజు శ్రీష్ణ, శ్రీనివాస్ లకు వద్దిరాజు పురుషోత్తమ రావు, వద్దిరాజు తాండవకిషన్ రావు, సిరివేలు వెంకటేశ్వర్ రావు ప్రతిభా అవార్డులను ముఖ్యఅతిథి తమ్మెర లక్ష్మినరసింహారావు చేతుల మీదుగా అందజేశారు. నగదు అవార్డు పారితోషకులైన వద్దిరాజు జయకుమార్, వద్దిరాజు రాంకిషన్ రావు, మల్లెం రంగారావు మోత్కురు మనోహర్ రావులకు సంఘ బాధ్యులు కృత్జ్ఞతలు తెలియజేశారు. ఈ సభలో కార్యదర్శి ముసిపట్ల శ్రీనివాసరావు కోశాధికారి చిట్టంపల్లి రవీందర్ రావు, గౌరవాధ్యక్షులు జి.వి.రత్నాకర్ రావు, వద్దిరాజు రాంకిషన్ రావు, ప్రసాదరావు, నాగరాజు, రవీందర్ రావు, శ్రీకాంత్, సుదర్శన్ రావు, వెంకట్, చంద్రశేఖర్, రత్నాకర్, ప్రశాంత్, జయప్రసాదరావు, గణపతిశర్మ, మాధవరావు, మహిళా సభ్యులు ఇందిర జ్యోతి, శైలజ, వాణి, గీత, శ్రీదేవి, ఉమాదేవి, రమా, మధులిక, అనిత తదితరులు పాల్గొన్నారు.

# వర్ష నష్టంపై ఎమ్మెల్యే మురళీ నాయక్ సమీక్ష



**వరంగల్ వాయిస్, నెల్లికుదుర్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహబూబాబాద్ శాసనసభ్యుడు భూక్యా మురళి నాయక్ భారీ వర్షంతో వరద ప్రవాహానికి నష్టపోయిన ప్రజలను రైతుల గురించి సంబంధిత అధికారులతో అత్యవసర రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కష్ట కాలంలో ప్రతి అధికారి ప్రజలకు రైతులకు అండగా నిలవండి, నష్టపోయిన ప్రతి ఇంటి గడపకు వెళ్లండి, గ్రామాల్లో తాగునీటి సమస్య ఉండకుండా తక్షణమే చొరవ చూపండని ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామంలో ఉన్నటువంటి రైతులు గాని నష్టపోయినటువంటి ప్రజలు గాని తనకు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే మాత్రం ఆ గ్రామ అధికారులపైన, మండల అధికారులపై సీరియస్ యాక్షన్ ఉంటుందన్నారు. వారికి మెమోలు జారీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి అనగా వైద్యా, విద్యుత్, రెవెన్యూ, మిషన్ భగీరథ , అగ్రికల్చర్ , ఆర్ అండ్ బీ, గ్రామ సెక్రటరీలతో ఈ సమావేశంలో మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుంచి మహబూబాబాద్ నియోజకవర్గంలో భారీ స్థాయిలో వర్షపాతం నమోదవడం భారీ వర్షాల వల్ల చెరువుల గొలుసు కట్టాలు తెగిపోవడంతో గూడూరు మండల కేంద్రంలోని గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలు అలాగే రైతులు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. అలాగే వారి జీవన గమనాన్ని పూర్తిగా కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా వరదలతో నష్టపోయినటువంటి బాధితులు ఎడ్లు గాని గొర్రెలు గానీ పంట పొలాలు గాని ఆస్తి నష్టంగానీ ఇతర నష్టాలని క్షుణ్ణంగా సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, ఎమ్మార్వోలు, సంబంధిత ఏఈతో, డీఈతో సర్వే చేపించుకొని పూర్తి నివేదికను సమర్పించాలన్నారు. వర్షాలు వరదల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని, భారీ వర్షం వరద ప్రవాహానికి నష్టపోయిన ప్రజలు రైతుల గ్రామాల్లో సమస్యలపై సంబంధిత అధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం ఏర్పాటు చేశానని, అధికారులు నిత్యం ప్రజల మధ్యలో ఉండాలని ప్రజల కోసం పనిచేయాలని, ఆదమరిస్తే వేటు తప్పదని హెచ్చరించారు. ముఖ్య సమస్యలు ఉన్న నీటిపారుదల పీఆర్, ఆర్అండ్ బీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు రోజులుగా కొన్ని తండాలు, గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కువ ఉండడంతో సంబంధిత నీటిపారుదల అధికారులపై మండిపడ్డారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు, వైద్య సేవలు, విద్యుత్, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మత్తుల విషయంలో అధికారులు బాధ్యతయుతంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా నగర్ వీధి ఏర్పాటు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** శ్రీ విఘ్నేశ్వర సహకార పరపతి సంఘం యూత్ ఆధ్వర్యంలో 19వ డివిజన్ లో ఉన్న ఇందిరా గాంధీ బొమ్మ విధికి ఇందిరానగర్ విధి అని బోర్డు స్థాపించడం జరిగింది. దీనికి శ్రీ విఘ్నేశ్వర సహకార పరపతి సంఘం సభ్యులందరూ పాల్గొని బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశానే. ఈ కార్యక్రమానికి దాసరి రాజేష్, అంబి సాంబరాజు, కూచన రవీందర్, మామిడాల సతీష్ (హిందూ కట్టర్) పాల్గొన్నారు. దీనిలో ఉత్సవ సమితి, సంఘం అధ్యక్షుడు వంగరి జయప్రకాష్, కార్యదర్శి దాసి శివ కృష్ణ, కోశాధికారి రామ సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు ఓరుగంటి రాజేందర్, కొక్కొండ వెంకటేశ్వర్లు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ సినిమా
మంగళవారం 10 సెప్టెంబర్ 2024




## చిత్రీకరణ ముగింపులో

# రాజాసాబ్

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న 'రాజా సాబ్' చిత్రీకరణ పరుగులు పెడుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ పరిసరాల్లో ప్రభాస్, కథానాయికలు, కొద్దిమంది హాస్యనటులపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. మారుతి దర్శకత్వంలో టి.జి.విశ్వప్రసాద్ నిర్మిస్తున్న చిత్రమిది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్‌తోపాటు మరో కథానాయిక ఇందులో నటిస్తోంది. హారర్ అంశాలతో కూడిన రొమాంటిక్ చిత్రమిది. ప్రభాస్ స్టైలిష్ అవతారంలో సందడి చేయనున్నారు. ప్రభాస్ చేతిలో చాలా సినిమాలే ఉన్నా, కొంతకాలంగా 'రాజా సాబ్' సినిమాపైనే దృష్టి కేంద్రీకరించారు. దాంతో సినిమా శరవేగంగా సాగుతోంది. వచ్చే వేసవి సందర్భంగా ఏప్రిల్ 10న ఈ సినిమాని పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారు. ప్రభాస్ సినిమాలకు తగ్గట్టుగానే భారీ హంగులతో 'రాజాసాబ్' రూపొందుతోంది. తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు.




# హాట్ కేకుల్లా టికెట్స్

## 27న విడుదలకు సిద్ధంగా దేవర

### చిత్ర ప్రమోషన్‌లలో తారలు బిజీ

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'దేవర' భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే పాటలతో పలు రికార్డులు సొంతం చేసుకున్న ఈ సినిమా తాజాగా మరో ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఇటీవల ఓవర్సీస్‌లో దీని ప్రీసేల్ టికెట్ బుకింగ్స్ ఓపెన్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి.
యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోన్న ఈ సినిమా ట్రైలర్ నేడు విడుదల కానుంది. ఇది రిలీజ్ కావడానికి ముందే ఓవర్సీస్‌లో ప్రీసేల్ బుకింగ్‌తో మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరుకుంది. దీంతో నార్త్ అమెరికన్ బాక్సాఫీస్‌లో అత్యంత వేగంగా టికెట్ల ప్రీసేల్ ద్వారానే వన్ మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరిన సినిమాగా 'దేవర' నిలిచింది. ట్రైలర్ కూడా రిలీజ్ కాకముందే ఈ ఘనత సాధించిన మొదటి భారతీయ చిత్రంగా రికార్డు నెలకొల్పింది. దీంతో ఎన్టీఆర్ అభిమానులు సంబరపడుతున్నారు. ట్రైలర్ రిలీజ్ అయ్యాక ఈ సంఖ్య మరింత పెరిగి మరిన్ని రికార్డులు నెలకొల్పే అవకాశముందని అనుకుంటున్నారు.
ముంబయిలో 'దేవర' ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి. ఎన్టీఆర్, జాన్వీకపూర్, సైఫ్ అలీఖాన్‌లు వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొని సినిమా విశేషాలు పంచుకుంటున్నారు. ఈ సినిమాతో జాన్వీ కపూర్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నారు. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంత నేపథ్య కథతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. రెండు భాగాలుగా ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.



# సికిందర్‌లో కాజల్ అగర్వాల్

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ 'సికందర్'. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.
సికిందర్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తెలిసిందే. తాజాగా ఈ మూవీలో మరో భామ కూడా చేరిపోయింది. ఇంతకీ ఎవరా బ్యూటీ అనుకుంటున్నారా..? టాలీవుడ్ కలువ కండ్ల సుందరి కాజల్ అగర్వాల్ మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నట్టు వచ్చిన వార్తలు నిజమయ్యాయి. సికిందర్ టీంలోకి కాజల్‌కు స్వాగతం పలుకుతూ.. సెట్స్‌లో జాయిన్ అయిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. మరి మురుగదాస్ ఈ ఇద్దరు భామలను ఎలాంటి పాత్రల్లో చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో సికిందర్ ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ సమాచారం. ఓ వైపు ఎమోషన్స్‌ను హైలెట్ చేస్తూనే.. మరోవైపు హై ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌తో సికిందర్ సాగనుందట. ఈ చిత్రంలో పాపులర్ యాక్టర్ సత్యరాజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.

# తనూజ్ వీర్వాణి తో బ్రేకప్

## ప్రైవేట్ ఫోటోలు లీకే కారణమని పుకార్లు



కమల్ హాసన్ కుమార్తె అక్షర హాసన్‌తో నాలుగేళ్లు డేటింగ్‌లో ఉన్న తర్వాత బాలీవుడ్ నటుడు తనూజ్ వీర్వాణి ఆమెకు బ్రేకప్ చెప్పారు. తాజాగా వీరి బ్రేకప్‌కు గల కారణాన్ని ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. గతంలో అక్షర హాసన్ ప్రైవేట్ ఫోటోలు ఆన్‌లైన్‌లో లీక్ కావడంపై స్పందించారు. బ్రేకప్ అయిన తర్వాత కూడా నేను అక్షరతో మాట్లాడుతూనే ఉన్నాను. ప్రేమలో ఉన్న వ్యక్తులు పరస్పరం ఒకరినొకరు గౌరవించు కోవాలి. ఒకరికోసం ఒకరు అండగా నిలబడాలి. మా ఇద్దరికీ ఆ విషయంలో విభేదాలు వచ్చాయి. అందుకే విడిపోయాం. ఆమె ప్రైవేటు ఫొటోలు లీక్ అయిన కారణంగా నేను బ్రేకప్ చెప్పలేదు. కానీ.. ఆ వివాదం తర్వాత మా ఇద్దరికీ దూరం పెరిగింది. అవి నా కారణంగా లీక్ అయ్యాయని ఆమె భావించింది. అందుకే అవసరం ఉన్నప్పుడు ఆమె నాకు అండగా నిలబడలేకపోయింది. ఈ విషయంలో నేను ఆమెను నిందించాలని అనుకోవడం లేదు.. ఎందుకంటే ఎవరి కారణాలు వాళ్లకు ఉంటాయని చెప్పారు. గతంలోనూ ఈ విషయంపై తనూజ్ మాట్లాడారు. 'నేను అక్షర ప్రైవేటు ఫొటోలు లీక్ చేసినట్లు ఎన్నో పత్రికల్లో రాశారు. ఈ విషయాన్ని ఆమె ఖండిరచలేకపోయింది. వ్యక్తిగతంగా నన్ను నమ్మినప్పటికీ బయట ప్రపంచానికి మాత్రం నా తప్పులేదని ఒక్క ప్రకటన కూడా ఇవ్వలేకపోయింది. ఆ విషయంలో ఎంతో బాధపడ్డాను. అక్షర ఫొటోలు లీక్ అవ్వడంపై నిజం ఎప్పటికైనా బయటకు వస్తుందని నమ్ముతున్నానని తనూజ్ వీర్వాణి వివరించారు.

www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

మంగళవారం, సెప్టెంబర్ 10, 2024




# తెలంగాణ వీరనారి ఐలమ్మ

## కొనియాడిని ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కొనియాడారు. అన్నారు. తెలంగాణ వీరనారి, సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ హంటర్ రోడ్డులోని ఆమె విగ్రహానికి శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారదా దేవితో కలిసి కడియం కావ్య పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజాస్వామిక పోరాటానికి స్ఫూర్తినిచ్చిన ఐలమ్మ సేవలను, ఆమె ధైర్యసాహసాలను గుర్తు చేశారు. మహిళా చైతన్యానికి, సాధికారతకు, వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని అభివర్ణించారు. అనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్ ముఖులకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనందరికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ జంక్షన్ లో..

హనుమకొండ అంబేద్కర్ జంక్షన్ లో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ నిజాం సర్కారు అండతో రెచ్చిపోయిన భూస్వాములను, దోరల దేశ్ ముఖ్ లను, రజాకార్లను, పటేల్, పట్వారీల పెత్తనాన్ని, దౌర్జన్యాలను, అరాచకాలను ఎదిరించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను నేటి మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, బీసీ మహిళ సంఘం అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి, బీసీ మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మజాదేవి, వనజ, బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇంచార్జి అరేగంటి నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు హరిప్రసాద్, డాక్టర్ ఒడితల రాము, దాడి రమేష్ యాదవ్, పెరుమాండ్ల అనిల్, పంజాల మధు, గంధసిరి శ్రీనివాస్, విక్రమ్, కొడారి అనిల్, సుమన్ పాల్గొన్నారు.




### డీఎంఎస్పీ ఆధ్వర్యంలో..

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా డీఎంఎస్పీ ఆధ్వర్యంలో సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్ మాట్లాడుతూ ఆత్మగౌరవ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. వరంగల్ లో ఐలమ్మ పోరాట స్ఫూర్తిని తెలిపేలా మ్యూజియం ఏర్పాటు చేసి, అందులో ఆమె విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునీల్, డీఎంఎస్పీ వరంగల్ నాయకులు ఠాగూర్, కలాం, జీవన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# కూరగాయల్లో లోపించిన నాణ్యత

## ఆగ్రహించిన తహసిల్దార్ సునీత

**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల గ్రామంలోని మోడల్ స్కూల్, కేజీబీ పాఠశాలలను, కళాశాలలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు తహసిల్దార్ సునీత, ఆర్ఐ సురేందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. వంటశాలను పరిశీలించి కూరగాయల్లో నాణ్యత లోపించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యమైన కూరగాయలు, సరుకులను పంపిణీ చేయాలంటూ కాంట్రాక్టర్ ను మందలించారు.



# పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

## మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు

**వరంగల్ వాయిస్, పరకాల :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామాల్లో పిచ్చి మొక్కలు పెరిగి చెత్త చెదారం పేరుకు పోయినందున పంచాయతీ కార్యదర్శులు ప్రతి రోజూ క్షేత్ర స్థాయిలో పర్యటించి పారిశుధ్యం పనులు చేయించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. పరకాల మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. నీరు నిలువకుండా చర్యలు చేపట్టాలని, దోమలు రాకుండా ఫాగింగ్ చేపట్టాలన్నారు.అలాగే 12వ తేదీన జరుగనున్న శాసన సభ్యుల వారి సమీక్షా సమావేశం ఎజండా ప్రకారం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో చర్చించి పూర్తి వివరాలతో హాజరు కావాలన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం..

## పీఆర్టీయూ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్ రెడ్డి




**వరంగల్ వాయిస్, గీసుకొండ :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పీఆర్టీయూ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్ రెడ్డి ప్రకటించారు. గీసుకొండ మండలంలోని ధర్మారం హైస్కూల్ లో పీఆర్టీయూ సర్వసభ్య సమావేశం గీసుకొండ మండల శాఖ అధ్యక్షులు కల్లూరి వేంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పింగిళి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధిస్తామని, మోడల్ స్కూల్ టీచర్స్ కు 010 పద్దు ద్వారా జీతాలు ఇప్పిస్తామని, కేజీబీవీ టీచర్స్ కు టైం స్కేల్ ఇచ్చే విధంగా కృషి చేస్తామని, అన్ని యాజమాన్య ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్ ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పిస్తామని, పీజీహెచ్ఎం ప్రమోషన్స్ ఇప్పిస్తామని, 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ అమలు అయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కల్లూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా మార్త శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులుగా బొల్లం రవి, ఎన్.ఇందిరా దేవి, ఉపాధ్యక్షులుగా ఎన్.మాలతి, ఎం.బల రాజు, కార్యదర్శులుగా జి.పద్మజ, ఎం.స్వాతి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఈదునూరీ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్, మాజీ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సూరం శంకర్ రావు, తమ్మి దయాకర్, పత్రికా సంపాదక సభ్యులు రాజు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టాభి, నల్లబెల్లి మండల అధ్యక్షులు మహేందర్, దుగ్గొండి మండల మాజీ అధ్యక్షులు సుధాకర్, స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు రఘు, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎన్నికల పర్యవేక్షకులుగా సంగెం మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి విజయ్, రాజేందర్ వ్యవహరించారు.



# రుద్రమ నగర్ లో కుంకుమార్చన

వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగసాయిపేట గవి చర్ల రోడ్డులోని రుద్రమ నగర్ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నాలుగో రోజు మంగళవారం మంగళ గౌరీ కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వెళిదే భార్గవ్ శర్మ ఆధ్వర్యంలో సాంప్రదాయ పద్ధతిలో పూర్తి చేశారు. కుంకుమార్చన పూజలో మహిళలు 50 మంది మంగళ గౌరీ అమ్మవారిని స్మరిస్తూ పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో రుద్రమ నగర్ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

**- వరంగల్ వాయిస్, కరీమాబాద్**